


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 269 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 3 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :269 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 3 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ‘ఎస్ఐఆర్’ను సీరియస్ గా తీసుకోవాలి..

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

### శ్రేణులకు చంద్రబాబు కఠిన సందేశం

- ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం
- చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటూ ప్రత్యర్థి పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు
- ఎస్ఐఆర్ ప్రక్రియలో మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం ముఖ్యం అని సూచన
- కార్యకర్తల సంక్షేమం, సాధికారతకు పార్టీ పెద్దపీట వేస్తుందని హామీ






పెన్ పవర్ డెస్క్:ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో నష్టపోతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు గట్టిగా దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో, ‘గొడ్డలి పార్టీ’ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ‘చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి’ అంటూ ప్రత్యర్థి పార్టీని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, పరిశీలకుల కోసం నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమం పార్టీ భవిష్యత్ కార్యాచరణకు, ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టేలా సాగింది.

- మిగతా 2లో

## అమరావతిపై జగన్ వైఖరి

# బాధ్యతారాహిత్యం

- వైసీపీ ప్రభుత్వం అమరావతిని అల్లకల్లోలం చేసిందన్న రాంప్రసాద్ రెడ్డి
- అమరావతి రైతుల కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారని మండిపాటు
- అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ అనుసరిస్తున్న వైఖరిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన.. అమరావతి గురించి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారా హిత్యమైనవని మండిపడ్డారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది

- మిగతా 2లో



## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- ‘బాలాజీ రైల్వే డివిజన్’ ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు
- ప్రత్యేక డివిజన్‌తో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని సూచన

- మిగతా 2లో



## మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు

# తీవ్ర ఆగ్రహం..

- ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై రఘురామ ఆగ్రహం
- తనపై అసత్య ఆరోపణలు చేశారని మండిపాటు
- హింసను ప్రేరేపించే వారిపై చర్యలు తీసుకోవడాన్ని ప్రభుత్వానికే వదిలేస్తున్నానని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ఆంధ్రప్ర దేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భీమవరంలో జరిగిన ఒక సమావేశంలో

- మిగతా 2లో

## ఏలూరులో అగ్ని ప్రమాదం.. ఇద్దరు మహిళలు సజీవదహనం

ఏలూరు జిల్లా వేలేరుపాడులో అగ్ని ప్రమాదం జరిగింది. నిద్రిస్తున్న సమయంలో ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇద్దరు మహిళలు సజీవదహనమయ్యారు. వలగాని సావిత్రి (60), పూలమ్మ (65) నిద్రలోనే ప్రాణాలు విడిచారు. తెలంగాణలోని సూర్యాపేట నుంచి పూలమ్మ తన చెల్లిని చూసేందుకు ఏలూరు వచ్చినట్లు తెలుస్తోంది. మంటల ధాటికి ఇల్లూ పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటలు వ్యాపించి పొరుగున ఉన్న మరో ఇల్లు కూడా కాలిబూడిదైంది.



## పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత..

# భారీగా పోలీసుల మోహరింపు

- హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ
- గచ్చిబౌలిలో జరగాల్సిన కార్యక్రమానికి శాంతిభద్రతల కారణాలు
- అనుమతి కోరుతూ జనసేన వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు
- పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు
- నివాసం వద్దకు చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత

పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జనసేన పార్టీ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పవన్ తన

- మిగతా 2లో





## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

# రావొద్దనడానికి మీరెవరు

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన

- మిగతా 2లో

## “ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి”..

### ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ

- మిగతా 2లో

# పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారు




- పవన్ కల్యాణ్ పై మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నటుడిగా పవన్ ను ఇష్టపడతామన్న మహేష్ గౌడ్
- రాజకీయపరంగా వ్యతిరేకిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పవన్ కల్యాణ్‌పై తనకు ఉన్న వ్యక్తిగత అభిమానానికి, రాజకీయాలకు


- మిగతా 2లో

# తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు
- హైదరాబాద్, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని ఆకాంక్ష
- రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# మీ జాగీరా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేశారు. జనసేన తెలంగాణలో ఉంటుందని, ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు. ఎన్నికల్లో దేశంలో ఎవరైనా, ఎక్కడైనా పోటీ చేయవచ్చని చెప్పారు. అంతేకాదు తాను తెలంగాణలో సమస్యలపై పర్యటిస్తానని కూడా పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేశారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తెలంగాణలో పర్యటించడానికి తాను సిద్ధమని పవన్ కల్యాణ్ తెలిపారు. తాను భయపడి వెనక్కు వెళ్లే వాడిని కానన్న పవన్ కల్యాణ్ తనకు తెలంగాణ నేల అంటే ఎంతో ఇష్టమని అన్నారు.

తెలంగాణలో అనేక మంది ఆంధ్ర కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారని, అనేక మంది పత్రికాధిపతులు ఇక్కడే తమ కార్యాలయాలను నడుపుతున్నారని, వారిపైన లేని ఆంక్షలు తనపైన ఎందుకని పవన్ కల్యాణ్ అన్నారు. ఇలాగయితే పరిశ్రమలు తెలంగాణకు ఎలా వస్తాయి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణలో కొందరు కావాలని ఈ రగడ సృష్టిస్తున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఇటువంటి బెదరింపులకు తాను భయపడేది లేదని చెప్?ఫరు. తాను కేసీఆర్, రేవంత్ రెడ్డి గురించి ఏనాడైనా మాట్లాడానా? అని పవన్ కల్యాణ్ నిలదీశారు.

### ఏపీ వాళ్లను అనలేదా?

తాను కోనసీమ కొబ్బరి చెట్లు తెలంగాణ వాళ్ల దిష్టి తగిలి మాడిపోయాయని అంటున్నారని, అలాగయితే ఆంధ్రప్రజలపై కొందరు ఎంత విషం చిమ్మారని అన్నారు. తెలంగాణ దేశంలో అంతర్భాగం అన్న విషయాన్ని మర్చిపోవద్దని పవన్ కల్యాణ్ అన్నారు. వైఎస్ హయాంలో ఇలాగే ఎగిరిన కొందరు ఎగిరితే తన్ని తగిలేశారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. తాను తెలంగాణలో గొడవలు సృష్టించడానికి రాలేదని అన్నారు. ఈ రగడ వెనక ఎవరున్నారో తనకు తెలుసునన్న పవన్ కల్యాణ్ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు గురించి మాట్లాడితే తప్పు పడతారా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తన ఇంటి అడ్రస్ చెప్పడానికే ఇక్కడ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశానని చెప్పారు.

## ‘ఎస్ఐఆర్’ను సీరియస్ గా తీసుకోవాలి..

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

- మొదటి పేజి తరువాయి

**ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యం వద్దు..**

ప్రతి 20-25 ఏళ్లకు ఒకసారి జరిగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. “ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితానే పునాది. దీని ఆధారంగానే వ్యూహాలు, ప్రణాళికలు ఉంటాయి. జులై 14లోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ జరుగుతుంది. ఈ లోగా ఓట్ల చేర్పింపుల ప్రక్రియ పక్కాగా పూర్తి కావాలి. మన ఓట్లు ఉన్నాయా, లేవా అని నిరంతరం చూసుకోవాలి. ఎస్ఐఆర్‌ను ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవాలి. ఈ ప్రక్రియను నేను ప్రతిరోజూ పర్యవేక్షిస్తాను” అని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఏపీ ఓటర్లు తిరిగివచ్చి ఓటు వేయడం వల్లే కూటమి 164 స్థానాల్లో గెలిచిందని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.

**‘గొడ్డలి పార్టీ’తో జాగ్రత్త..**

ప్రతిపక్షంపై విరుచుకుపడుతూ చంద్రబాబు తీవ్ర పదజాలం ఉపయోగించారు. “చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి, లేకపోతే అది విషం చిమ్ముతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. గొడ్డలి పార్టీతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. నేను ఎన్నో పోరాటాలు చేశాను కానీ, ఇలాంటి నీచులతో ఎప్పుడూ చేయలేదు” అని అన్నారు. మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేశారని, గట్టిగా కౌంటర్ ఇవ్వగానే తోక ముడిచారని విమర్శించారు. నంద్యాలలో వైఎస్ విగ్రహం తలను వైసీపీ కార్యకర్తే తొలగించాడని, పోలీసులు వేగంగా స్పందించకుంటే ఆ నెపం టీడీపీపై నెట్టేవారని ఆరోపించారు. వివేకా హత్య కేసు ఒక కేస్ స్టడీ అని, ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**మిత్రధర్మం మనకు తొలి పరీక్ష..**

ప్రభుత్వంలోనే కాకుండా, పార్టీ కార్యక్రమాల్లోనూ మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సంపూర్ణ సమన్వయం పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. “ఎన్నికలప్పుడు కలిసి, మిగతా రోజుల్లో పట్టించుకోకపోతే కుదరదు. ఎస్ఐఆర్ ప్రక్రియ మన సమన్వయానికి తొలి పరీక్ష. దీని కోసం మూడు పార్టీలతో కో-ఆర్డినేషన్ కమిటీ వేస్తాం. క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల మిత్రపక్షాలు లేకపోయినా, వారిని కలుపుకొని వెళ్లాలి. 2024 ఎన్నికల కంటే ఎక్కువగా వారితో కలిసి పనిచేయాలి. మిత్రధర్మాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త పాటించాల్సిందే” అని ఆదేశించారు.

**కార్యకర్తలే పార్టీకి బలం.. ఇంటింటికీ ప్రచారం**

కార్యకర్తల సంక్షేమం, సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా, పిల్లల చదువు, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను వివరించారు. తాను అనుచరులను కాదని, సమర్థవంతమైన నాయకులను కోరుకుంటానని, అలాంటి నాయకత్వమే పార్టీకి బలమని అన్నారు.

రాబోయే కార్యాచరణను ప్రకటిస్తూ.. “జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు 45 రోజుల పాటు ఇంటింటి ప్రచారం చేపడతాం. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దాం. ఈ ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను. అందరం సైకిళ్లపై, వీలైతే ఈ-సైకిళ్లపై వెళ్లి ప్రజలను కలుద్దాం” అని పిలుపునిచ్చారు. పోలవరం ప్రాజెక్టును తిరిగి గాడిన పెట్టామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రాభివృద్ధికి బాటలు వేశామని, ఈ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నామినేటెడ్ పదవుల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తామని హామీ ఇచ్చారు.

## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు దూసుకుపోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో తెలుగు వారు మరెన్నో విజయాలను సాధించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని తన సందేశంలో పేర్కొన్నారు.

ప్రతి తెలుగు కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలని, అత్యున్నత జీవన ప్రమాణాలను సాధించాలని ఆకాంక్షించారు. ‘వికసిత భారత్ 2047’ లక్ష్య సాధన కోసం రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేస్తూ, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను

## కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏటా కోట్లాది మంది భక్తులు సందర్శించే తిరుపతిలో రైల్వే సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు. తిరుపతి కేంద్రంగా ‘బాలాజీ రైల్వే డివిజన్’ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉందని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని రైల్వే స్టేషన్లు... గుంతకల్, విజయవాడ, గుంటూరు, చెన్నై డివిజన్ల కింద ఉన్నాయని, దీనివల్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఒకే ప్రాంతం నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటం వల్ల ప్రయాణికుల నిర్వహణ, భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.

2024లోనే తిరుపతిని సుమారు 2.5 కోట్ల మంది భక్తులు సందర్శించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న

నగరానికి ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే, లక్షలాది మంది యాత్రికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చని సూచించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన నేపథ్యంలో, తిరుపతి డివిజన్ డిమాండ్‌ను కూడా పరిశీలించాలని ఆయన కోరారు.

## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

# రావొద్దనడానికి మీరెవరు

- మొదటి పేజి తరువాయి

ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు,” అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన ‘వారాహి’ వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

**విభజన తీరునే వ్యతిరేకించాను**

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. “రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష” అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్**

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. “హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు” అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే**

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. “ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి” అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం..

- మొదటి పేజి తరువాయి

సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టాలని అన్నారు. తానే స్వయంగా 4,000 ఎస్సీ, ఎస్టీ కేసులపై ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ మాట్లాడటంపై రఘురామ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీ సీఐడీకీ, సాధారణ ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులకు ఎలాంటి సంబంధం ఉండదని... అత్యంత సంచలనమైన కేసులు ఉంటే తప్ప, సీఐడీ పరిధిలోకి 200 కేసులకు మించి తీసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు.

అలాంటిది 4,000 కేసుల్లో ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ బరితెగించి మాట్లాడటం చూస్తుంటే, గతంలో జరిగిన తన కస్టోడియల్ టార్చర్ కేసులో ఆయన పాత్ర ఉందనే విషయం క్లియర్‌గా అర్థమవుతోందని రఘురామకృష్ణరాజు విమర్శించారు. అసలు ఛార్జిషీట్లు వేయించడంలో ఆయనకున్న సంబంధం ఏంటో పోలీసులు తేల్చాలన్నారు. అలాగే ఆ సమావేశంలో ఢిల్లీ నుంచి వచ్చిన జాన్‌మార్క్ అనే వ్యక్తి.. ‘వాళ్లను వేసేయాలి, వీళ్లను వేసేయాలి’ అంటూ హింసను ప్రేరేపించేలా పిచ్చిపిచ్చిగా మాట్లాడారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఉన్న వేళ, ఇలా హింసను ప్రేరేపిస్తూ మాట్లాడే వారిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది కూటమి ప్రభుత్వ విచక్షణకే వదిలేస్తున్నానని రఘురామ పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత..

- మొదటి పేజి తరువాయి

ఇంటి వద్ద ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు చేరుకోవడంతో పోలీసులు భారీగా మోహరించి వారిని అడ్డుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పేరిట ఓ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2,000 మందితో నిర్వహించే ఈ ఇండోర్ సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరింది. అయితే, శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ అంతరాయం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వంటి కారణాలను చూపుతూ సైబరాబాద్ పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ జనసేన పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది. మంగళవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం జనసేన పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో పవన్ కల్యాణ్ తన నివాసం నుంచే సాయంత్రం 4:30 నుంచి 5:30 గంటల మధ్య మీడియా, పార్టీ నేతలతో మాట్లాడతానని ప్రకటించారు. ఈ సమాచారంతో కార్యకర్తలు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలిరాగా, పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

మధ్య స్పష్టమైన తేడా ఉందని ఆయన పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్‌ను ఒక నటుడిగా తామంతా ఇష్టపడతామని, అయితే రాజకీయ పరంగా మాత్రం ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. “పవన్ కల్యాణ్ ఆంధ్ర మూలాలు ఉన్న నాయకుడు. నటుడిగా ఆయనపై మాకు గౌరవం ఉంది, కానీ రాజకీయంగా మేము ఆయనతో విభేదిస్తాం” అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ.. ఆయనను తెరవెనుక నుంచి ఎవరో వేరే వ్యక్తులు నడిపిస్తున్నారని ఆరోపించారు.

## అమరావతిపై జగన్ వైఖరి బాధ్యతారాహిత్యం

- మొదటి పేజి తరువాయి

గత వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి, రాజధాని నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి.. ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఎండగట్టారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసి, వేలాది కుటుంబాలను గత వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా, ఇప్పుడు అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ, నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, రాష్ట్ర గౌరవ ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తున్నాయని స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం కొనసాగుతుందని, దీనిపై జగన్ రాజకీయాలు చేయడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

## “ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి”..

- మొదటి పేజి తరువాయి

పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు.

రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి” అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

# విద్యార్థి అక్షయ్ వశిష్ఠా కి జిల్లా కలెక్టర్ అభినందనలు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 02**

జేఈఈ అడ్వాన్స్ 2026 లో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి నందు 509 వ ర్యాంకు సాధించిన విద్యార్థి పసుపుల అక్షయ్ వశిష్ఠా ని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అభినందించారు. స్థానిక ఒంగోలు పట్టణం భాగ్యనగరం లో గల నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు విద్యను అభ్యసించిన అక్షయ మాట్లాడుతూ ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు నారాయణ ఒలంపియాడ్ భాగ్యనగర్ నందు, ఇంటర్మీడియట్ నెల్లూరు నారాయణ కాలేజీ నందు చదువుకున్నట్లు తెలియజేశారు. తన ఈ విజయానికి దోహదం చేసిన నారాయణ యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందానికి సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అక్షయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం..





**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 2**

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంత దూరమైనా వెళ్తాం.. నాణ్యమైన విద్య అందించడం మా బాధ్యత అనే నినాదంతో ముటుకుల సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది వినూత్న ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులను, కూలీలను నేరుగా కలిసి విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ వారి మనసులను గెలుచుకుంటున్నారు.పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.పిల్లల భవిష్యత్తుకు విద్యే బంగారు బాట అని, చిన్నప్పటి నుంచే మంచి విద్య అందిస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండే తల్లిదండ్రులకు పాఠశాల సమాచారం చేరవేయాలనే ఉద్దేశంతో పొలాల వద్దకే వెళ్లి ప్రచారం నిర్వహించడం విశేషంగా నిలిచింది. రైతులు పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ వారి వద్దకు వెళ్లి పాఠశాల విశేషాలు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభను వెలికితీసే ప్రత్యేక శిక్షణల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తుపై శ్రద్ధ చూపుతూ తమ వద్దకే వచ్చి వివరాలు చెప్పడం అభినందనీయమన్నారు. విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పాఠశాల సిబ్బంది చేస్తున్న కృషి ఆదర్శంగా ఉందని కొనియాడారు.

పాఠశాల డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందాలనే లక్ష్యంతో ఇంటింటికీ, పొలాలకూ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను మంచి విద్యాసంస్థల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న సిద్ధార్థ హైస్కూల్ సిబ్బందిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. విద్యా చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల ప్రభావాన్ని చూపుతోంది.

### భూసారాన్ని పెంచటానికి రసాయన

# ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

### మండలం వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 2**

వ్యవసాయంలో భూసారాన్ని పెంచడానికి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి పచ్చిరొట్టె ఎరువులు అత్యంత కీలకమైనవని. రసాయన ఎరువుల ఖర్చు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత కాలంలో, తక్కువ ఖర్చుతో నేలను సారవంతం చేసుకోవడానికి ఇది ఒక అద్భుతమైన సాంప్రదాయ, శాస్త్రీయ పద్ధతియని వీటి వలన ఎన్నోలాభాలు ఉన్నాయని వివరించారు. భూసారం, సేంద్రియ కర్బనం పెరుగుదల ఉచితంగా నత్రజని స్థాపన ,మట్టి భౌతిక స్థితిలో మార్పు, చవుడు భూముల పునరుద్ధరణ, కలుపు నివారణ, పర్యావరణ రక్షణ కలుతుందన్నారు. జనుములు ఎకరాకి 10-12 కిలోలు,జీలుగలు ఎకరాకి 12-15 కిలోలు, పిల్లిపెసరలు ఎకరాకి 6-8 కిలోలు వేసుకున్నట్లయితే కావాలసిన పచ్చిరొట్టె ఎరువులు పొలానికి అందుతాయన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీ పై పచ్చిరొట్టె విత్తనాలైన జీలుగలు, జనుములు , పిల్లిపెసరలు పంపిణీ చేస్తున్నామన్నారు . కావలసిన రైతులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్ , ఫోన్ నంబర్ తీసుకొని వెళ్లి మీకు కావలసిన విత్తనాలు పొందవచ్చునన్నారు.ఓక్కొక్క రైతుకి 5 ఎకరాలు కి అవసరమైన విత్తనాలు సబ్సిడీ లో ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరం గిద్దలూరు మండలానికి 15 క్వింటాళ్ళ జీలుగలు, 20 క్వింటాళ్ళ జనుములు , 15 క్వింటాళ్ళ పిల్లిపెసరలు కేటాయించడం జరిగిందని.ఇప్పటి వరకు జీలుగలు 10 క్వింటాళ్ళు, జనుములు 7.4 క్వింటాళ్ళు, పిల్లిపెసరలు 5.2 క్వింటాళ్ళు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు.రిజిస్ట్రేషన్ చేసిన మొత్తం రైతుసేవాకేంద్రలకి పంపడం జరిగిందని. జీలుగలు పూర్తి ఖరీదు క్వింటా కి రూ. 16000/- సబ్సిడీ రూ. 8000/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 8000/-, జనుములు పూర్తి ఖరీదు క్వింటా కి రూ. 15400/- సబ్సిడీ రూ. 7700/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 7700/-, పిల్లిపెసరలు పూర్తి ఖరీదు క్వింటా కి రూ. 19600/- సబ్సిడీ రూ. 9800/- రైతు కట్టవలసిన మొత్తం రూ.9800/-. లని విజయ భాస్కర్ రెడ్డి.తెలిపారు.

# రెవెన్యూ సమస్యల రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యం

### - కలెక్టర్ పి.రాజాబాబు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 02**

వచ్చే ఏడాది మార్చి నాటికి రెవెన్యూ సమస్యల రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఒంగోలు డివిజన్ స్థాయి రెవెన్యూ సదస్సు జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని రెవిన్యూ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల పట్ల వీఆర్వోల ప్రవర్తన దురుసుగా ఉంటే సహించబోనని ఆయన హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలతో వ్యవహరించే విధానం కూడా మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. భూ ఆక్రమణలపై ఉదాసీనంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూకి సంబంధించిన ' మీకోసం ' అర్జీల పట్ల వీఆర్వోలు వ్యవహరిస్తున్న తీరును తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన చెప్పారు. మ్యుటేషన్లు, కుల, మరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా మంజూరు చేయాలన్నారు. రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో వచ్చే నెలకు గణనీయమైన పురోగతి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవో స్థాయిలో నెలకు రెండుసార్లు, తహసిల్దార్ స్థాయిలో వారానికి ఒకసారి ఈ విధమైన రెవిన్యూ సదస్సును నిర్వహించి క్షేత్రస్థాయి సమస్యల పరిష్కార పురోగతిపై సమీక్షించాలని ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా రెవిన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తనతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. నిషేధిత 22( ఏ ) భూములు, జీరో ఖాతాలు, ఇతర రెవెన్యూ అంశాలపైనా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్షించి మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డీ.ఆర్.వో. మాధురి, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# గంజాయి అమ్మిన, తాగిన కఠిన చర్యలు





### సిఐ షేక్ అన్వర్ బాషా

**కందుకూరు పెన్ పవర్, జూన్ 1**

గంజాయి అమ్మిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ షేక్ అన్వర్ బాషా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశముల మేరకు కందుకూరు డిఎస్పీ సూచనలతో, కందుకూరు సర్కిల్ సిఐ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణము లోని పోతురాజు మిట్ట, బండపాలెం, ప్రాంతం లో గంజాయి సంబందించిన అనుమానిత ప్రదేశములలో , కందుకూరు సిఐ ఆధ్వర్యం లో కందుకూరు పట్టణ కందుకూరు రూరల్ ఎస్సై లు ప్రత్యేక బృందలుగా ఏర్పడి తనిఖీ చేసి, తదుపరి అక్కడి ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు సర్కిల్ సిఐ షేక్ అన్వర్ బాషా మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, రవాణా చేస్తున్న లేదా వాడుతున్న పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలి అని, సమాచారం ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును అని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యముగా ఉంచబడతాయి అని తెలియజేసినారు.గంజాయి గురించి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోని, కందుకూరు పట్టణమును గంజాయి రహిత పట్టణముగా తీర్చి దిద్దడానికి ప్రజలు అందరూ పోలీసు వారికి సహకారం అందించాలి అని తెలియజేశారు.

# చిన్నారుల భవిష్యత్తుకు అంగనవాడి బాటలు వేస్తుంది..

**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 2**

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్త బేబీరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి వారి సమగ్ర అభివృద్ధికి సహకరించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రాల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త బేబీరాణి మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అక్షరాభ్యాసానికి ముందే పిల్లల్లో నేర్చుకునే ఆసక్తి పెంపొందించడం, క్రమశిక్షణ అలవాటు చేయడం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడం



వంటి అంశాల్లో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, గుడ్లు, పాలు, ఆరోగ్య పరీక్షలు, ఆటల ద్వారా విద్యాబోధన వంటి పలు సేవలను అందిస్తోందన్నారు.చిన్నారులు పాఠశాల విద్యకు సిద్ధమయ్యేలా ప్రాథమిక నైపుణ్యాలను అంగన్వాడి కేంద్రాల్లో నేర్పిస్తున్నట్లు చెప్పారు.గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో సాగాలంటే తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో చేర్పించి వారి విద్యా, ఆరోగ్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.

# బాలికల్లో నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి...



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 2**

పుల్లల చెరువు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు మంగళవారం నిర్వహించారు. బాలికల్లో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వారి విద్య, ఆరోగ్యం, భద్రత అంశాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ వేసవి సెలవులను వృథా చేయకుండా కొత్త విషయాలు నేర్చుకోవడానికి, తమలోని ప్రతిభను వెలికితీయడానికి బాలికలు ఈ శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, బాలికల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా వివిధ ఆటలు, సృజనాత్మక కార్యక్రమాలు, చర్చా వేదికలు నిర్వహించి బాలికలను ఉత్సాహపరిచారు. సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బాలికలు, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈనెల 3వ తేదీన గిద్దలూరులో రైతు సంఘల సమైక్య సమావేశం




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 2**

గిద్దలూరు పట్టణంలోని తిరుమల కన్వర్షన్ హాల్ లో ఈనెల జూన్ 3వ తేదీన రైతు సంఘల సమైక్య సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి గతంలో రైతులకు మేలు చేయాలని రైతు సంఘాల సమైక్య ను స్థాపించినారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఈ రైతు సంఘల సమైక్యలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. అందులో భాగంగా రైతు సమస్యలపై పంటల గిట్టుబాటు ధరలపై చర్చించేందుకు గిద్దలూరు నియోజకవర్గ రైతులు ఈ సమావేశానికి తరలి రావాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటంలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మొక్కజొన్న, పొగాకు, పత్తి తదితర పంటల సమస్యలపై చర్చించేందుకు రైతులు ముందుకు రావాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వలేటివారిపాలెం ఎస్సైగా ప్రేమ్ కుమార్ నియామకం

**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూన్ 2**

వలేటివారిపాలెం ఎస్సైగా బి. ప్రేమ కుమార్ మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు . ఆయన ఒంగోలు టౌన్ ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు . ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మరిడి నాయుడు ఒంగోలు విఆర్ కు వెళ్లారు. ఈ సందర్భం గా నూతన ఎస్సై ప్రేమ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు పేకాట కోడిపందాలు తదితర కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు . సమాచారం అందించిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచనున్నట్లు ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.




# ఉపాధ్యాయులు నిపుణ్ భారత్ లక్ష్యాలను సాధించాలి

## - ఆర్జేడీ లింగేశ్వర్ రెడ్డి

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 02**

నిపుణ్ భారత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) లింగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు రామచంద్ర మిషన్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) డీఆర్పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం తో విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) లింగేశ్వర్ రెడ్డి, మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు సందర్శించి శిక్షణ పొందుతున్న డీఆర్పీలతో ముచ్చటించి విలువైన సూచనలు అందించారు.

ఈ సందర్భంగా ఆర్జేడీ లింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. మార్కాపురం డీఈఓ సామా సుబ్బారావు మాట్లాడుతూ, విద్యార్థి కేంద్రిత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.



డిజిటల్ పరికరాల వినియోగంతో బోధనను మరింత అర్థవంతంగా చేయాలని, తమ జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎక్కువ పుస్తకాలు చదవడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన కేఆర్పీలు తెలుగు, ఆంగ్లం, గణితం, జాతీయ విద్యా విధానం--2020 (ఎన్ఈపీ -2020), టీఏఆర్ఎల్, దీక్ష, మిస్ కాన్సెప్ట్స్, కరిక్యులర్ గోల్స్ అండ్ కంపిటెన్సీస్ వంటి అంశాలపై డీఆర్పీలకు సమగ్ర శిక్షణ అందించారు.



శిక్షణా కాలంలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ దాసరి అనిల్ కుమార్ హాజరై శిక్షణార్థులకు విలువైన సూచనలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఎంఓ నాగేంద్ర నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ కుమార్, శిక్షణ పరిశీలకురాలు సౌజన్య, కేఆర్పీలు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, రాజేష్, వీరభద్రం, ప్రకాశం ,మార్కాపురం జిల్లాల డి ఆర్ పి లు పాల్గొన్నారు.

# కుటుంబంలో కలహాలు అలిగి ఇంటికి దూరమైన ముగ్గురు

## - ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల విజ్ఞప్తి







**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 02**

తమిళనాడు రాష్ట్రానికి చెందిన తండ్రి, కుమారుడు, వృద్ధ మహిళ గత మూడున్నర సంవత్సరాలుగా కనిపించకుండా పోయిన ఘటనలో ప్రజల సహకారం కావాలని తమిళనాడు వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని రాణిపేట జిల్లా అరక్కోణం రోడ్డు పరిధిలోని సోలింఘర్ గ్రామానికి చెందిన డి. రాజేష్ కుమార్ (39), ఆయన కుమారుడు ఆర్. సశ్వంత్ రాజేష్ (7), తల్లి డి. లలిత (65)లు 2022 నవంబర్ 13 నుంచి కనిపించకుండా పోయినట్లు వెల్లూరు సీబీసీఐడీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తమిళనాడు వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ డీఎస్పీ బి. సురేష్ పాండ్యన్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై డి. రాజేష్ కుమార్ భార్య ఆర్. సూర్య (36) ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కుటుంబ సమస్యల కారణంగా డి. రాజేష్ కుమార్ తన కుమారుడు, తల్లిని వెంట తీసుకుని వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు వెల్లడించారు. అప్పటి నుంచి భర్త, కుమారుడు, అత్త ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కుటుంబంలో ఏవైనా అపార్థాలు, మనస్పర్థలు ఉన్నా వాటిని పెద్ద మనసుతో క్షమించి, గత విషయాలను మరచి మళ్లీ అందరం కలిసి సంతోషంగా జీవించాలని కుటుంబ సభ్యులు కోరుకుంటు న్నారని పేర్కొన్నారు. కుటుంబ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుని తిరిగి ఇంటికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. పై ముగ్గురిలో ఎవరైనా ఎక్కడైనా కనిపించినా లేదా వారి ఆచూకీ తెలిసినా సమీప పోలీస్ స్టేషన్ కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం కోసం క్రైం బ్రాంచ్ సీఐడీ ఫోన్ నంబర్లు 98658 68988, 94981 05739, 0416-2263834 లను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులైన పెద్ద అక్క 83309 43925, చిన్న అక్క 96771 36687, భార్య సూర్య 63749 27726 నంబర్లకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సి ఎస్ పురంలో గంగమ్మ తల్లి తృతీయ తిరుణాల మహోత్సవ వేడుకలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 2**

మండల కేంద్రం సి.ఎస్.పురం లోని డి.జి.పేట రోడ్డులో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గంగమ్మ తల్లి దేవస్థానంలో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు గంగమ్మ తల్లి తృతీయ తిరునాళ్ల మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలను భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు ఈ నెల 5వ తేదీన ఉదయం యాగశాల ప్రవేశం, గణపతి పూజ, అంకురారోపణ, అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించనుండగా, సాయంత్రం 4 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా కోలాటం ప్రదర్శించనున్నట్లు తెలిపారు 6వ తేదీన అష్టదిక్పాలక, నవగ్రహ, శక్తి దేవతా మండపారాధనలతో పాటు సాయంత్రం విశేష పూజలు, గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు అనంతరం భక్తులను అలరించేందుకు పాటకచ్చేరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహోత్సవాల చివరి రోజు అయిన 7వ తేదీన ఉదయం 6.30 గంటలకు అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు, బండ్లు పొంగళ్ళు, అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కుబడులు చెల్లించుకుంటారని తెలిపారు మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే మూడు రోజులపాటు ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ అన్నప్రసాద వితరణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు



భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మాగుంట అభిమాని పుట్టా సుధాకర్ మృతి



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 02**

మాగుంట అభిమాని పుట్టా సుధాకర్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సుధాకర్ మృతికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతాపం తెలియజేశారు. 30 సంవత్సరాలు గా మాగుంట కుటుంబానికి అత్యంత ప్రీతి పాత్రుడుగా, అభిమాని గా మాతో ఎంతో సాన్నిహిత్యంగా ఉంటూ మమ్మల్ని ఎంతగానో అభిమానించే సుధాకర్ చనిపోవడం చాలా బాధాకరం అని మాగుంట తెలిపారు. సుధాకర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మాగుంట ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేయాలి

## బొబ్బూరి రమేష్



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 2**

కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన సి.ఎస్.పురం టీడీపీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన కనిగిరిలో ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజానికి అందించిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నకు మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు, ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, బలభద్ర రవి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ 2026లో శ్రీ హర్షిణి హోరైజన్ అకాడమీ విద్యార్థుల విశేష ప్రతిభ





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 02**

జేఈఈ అడ్వాన్స్ 2026 ఫలితాలలో శ్రీ హర్షిణి హోరైజన్ ఐఐటీ అండ్ నీట్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సంస్థకు మరొకసారి గర్వకారణంగా నిలిచారు. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2026 ఫలితాలలో అకాడమీకి చెందిన ఎ.ఏ.ఎస్. యువరాజ్ (హాల్ టికెట్ నెం. 266040098) ఆల్ ఇండియా ర్యాంక్ 2753 సాధించగా, కె. రిత్విక్ (హాల్ టికెట్ నెం. 266039042) ఆల్ ఇండియా ర్యాంక్ 2995 సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీపడే జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఈ ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ద్వారా శ్రీ హర్షిణి హోరైజన్ అకాడమీ అందిస్తున్న నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, విద్యార్థుల అంకితభావానికి నిదర్శనంగా నిలిచిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గొరంట్ల రవికుమార్ , కరస్పాండెంట్ గొరంట్ల కవిత , డైరెక్టర్ గోరంట్ల హరీష్, డీన్ డా. దాడి ఆంజనేయులు, బి. వెంకట రామయ్య, ప్రిన్సిపాల్స్ ఎం. ఏడుకొండలు,డి. రమేష్ , అకాడమిక్ డీన్ కె. నారాయణ, ఇతర అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థుల ఈ అద్భుత విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, తల్లిదండ్రులను, అకాడమీ సిబ్బందిని వారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఐఐటీలు, ఎన్ఐటీలు మరియు దేశంలోని ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ప్రవేశాలు సాధించేలా విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందిస్తామని తెలిపారు. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై తల్లిదండ్రులు, అధ్యాపకులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# 17 మంది వాహన చోదకులకు జరిమానా - సిఐ హాజరతయ్య




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 02**

వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు నగర ట్రాఫిక్ పోలీసులు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ఒంగోలు ట్రాఫిక్ సీఐ సి.హెచ్ హాజరతయ్య పేర్కొన్నారు. వారిలో 17 మందిని కోర్టు వారి వద్ద హాజరు పరచగా 17 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున రూ.1,70,000/- జరిమానా విధించినారని తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వాహనదారులందరూ మోటార్ వెహికల్ నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని తెలియజేశారు.

# అంకాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో పూసల బండి

## మొక్కుబడి చెల్లించిన అంగిరేకుల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 2**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో వెలసిన గ్రామదేవత అంకాలమ్మ తల్లికి మంగళవారం భక్తిశ్రద్ధలతో పూసల బండి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అంగిరేకుల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తమ మొక్కుబడి సందర్భంగా అమ్మవారికి పూసల బండి కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ పై రంగురంగుల పూసలు, పూలమాలలు, తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఇంటి వద్ద నుంచి గ్రామస్తులు, బంధుమిత్రులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా పూసల బండి ఊరేగింపు బాణాసంచా శబ్దాలతో, మేళతాళాలు, సంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ గ్రామ ప్రజలు భక్తి గీతాలు ఆలపిస్తూ అంకాలమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న అనంతరం కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పూర్వ సాంప్రదాయ ఆచారాలను కాపాడుతూ గ్రామదేవత పట్ల గ్రామస్తులకు ఉన్న భక్తి, విశ్వాసాలకు పూసల బండి కార్యక్రమం మరో నిదర్శనంగా నిలిచిందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలికా చిన్న ముసలయ్య, గ్రామస్తులు దొనపాటి మోహన్ రెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి, నన్నసాని రమేష్, దాసరి నారాయణస్వామి, నన్నసాని ప్రసాద్, నన్నసాని కృష్ణ , అరవ నారాయణ, ఎలికా వెంకటరమణయ్య, చందలూరి బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సూర్య శ్రీ ట్రస్ట్

## స్వయం ఉపాధితో కొత్త జీవితాన్ని ప్రసాదించిన దాతలు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 02**




ప్రకాశం జిల్లా, జంగంగుంట్లకు చెందిన శ్రీరామ్ క్రిస్టఫర్ అనే వ్యక్తి శారీరక వైకల్యంతో పాటు, తీవ్ర అనారోగ్య సమస్యలతో కుటుంబ భారాన్ని మోయలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. కుటుంబ సభ్యులందరూ కూడా అనారోగ్యంతో సతమతమవుతూ, కనీస అవసరాలకు కూడా ఇబ్బంది పడుతున్న తరుణంలో సామాజిక బాధ్యత కలిగిన సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వారి కష్టాన్ని గుర్తించింది. ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాషా గారు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్రవాస భారతీయుల ఆర్థిక సహకారంతో ఆ కుటుంబం గౌరవప్రదంగా జీవనోపాధి పొందేందుకు మార్గం సుగమం చేశారు. సుమారు రూ. 70,000 విలువైన ఫ్రిజ్, కూల్ డ్రింక్స్, బిస్కెట్లు, నిత్యావసర వస్తువులను అందజేసి, ఆ కుటుంబానికి ఒక చిన్నపాటి వ్యాపారాన్ని ఏర్పాటు చేశారు. సహాయం పొందిన వారు మాట్లాడుతూ మంచానికే పరిమితమైన నాకు, మా కుటుంబానికి ఈ రోజు మీరు ఇచ్చిన ఈ సామాగ్రి కేవలం వస్తువులు మాత్రమే కాదు, మాకు ప్రాణదానం చేసినట్లు లెక్క. ఆర్థికంగా చితికిపోయిన మా బ్రతుకులకు మీరు కొత్త వెలుగులు నింపారు. కష్టాల్లో ఉన్నప్పుడు మమ్మల్ని ఆదుకున్న సర్దార్ భాషా, మాకు ఆర్థిక సహాయం అందించిన ప్రవాస భారతీయులకు మేమెప్పటికీ కృతజ్ఞులమై ఉంటాంఅని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ భాషా గారు మాట్లాడుతూ, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే మానవత్వానికి పరిపూర్ణత ఉంటుందని అన్నారు. శ్రీరామ్ క్రిస్టఫర్ ఈ వస్తువులతో చిన్నపాటి వ్యాపారాన్ని మొదలుపెట్టి, ఆర్థికంగా నిలదొక్కుకుని గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# సుబ్బలక్ష్మమ్మకు నివాళులు

## పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 2**

విశ్రాంత ఉపాధ్యాయని ఆర్ సుబ్బలక్ష్మమ్మ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న గిద్దలూరు వైసిపి ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి రావూరి సుబ్బలక్ష్మమ్మకు(రిటైర్డ్ టీచర్) నివాసానికి వెళ్లి పుష్పగుచ్చలుంచి నివాళులు అర్పించి కుటుంభ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి రవీంద్రనాథ రెడ్డి , వైకాపా నాయకులు మండియం వెంకట్రామిరెడ్డి , తదితరులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాటి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

# జేఈఈ అడ్వాన్డ్‌లో సి ఎస్ పురం విద్యార్థుల ప్రతిభ








**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 2**

జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్ష ఫలితాల్లో సోమవారం విడుదలైన ఫలితాల్లో మండల కేంద్రమైన సి ఎస్ పురం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. సి.ఎస్.పురం గ్రామానికి చెందిన నాయుడు లక్ష్మీ తేజల్ ఆల్ ఇండియా కామన్ ర్యాంక్ (సీఆర్ఎల్) 87 సాధించగా, ఓబీసీ-ఎన్సీఎల్ విభాగంలో దేశవ్యాప్తంగా 12వ ర్యాంకు దక్కించుకున్నారు. తండ్రి నాయుడు రవి పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తుండగా, తల్లి అంజనీ కుమారి గృహిణి. ఐఐటీ ముంబైలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లో చేరడమే తన లక్ష్యమని లక్ష్మీ తేజల్ తెలిపారు. అలాగే ఇర్లా జ్వలిత ఆల్ ఇండియా కామన్ ర్యాంక్ 2648, ఓబీసీ-ఎన్సీఎల్ విభాగంలో 514వ ర్యాంకు సాధించింది. ఆమె తల్లిదండ్రులు ఇర్లా కొండయ్య, వేముల శైలజ ఇద్దరూ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. ఐఐటీ చెన్నైలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ చదవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు జ్వలిత వెల్లడించింది.మరో విద్యార్థి కొంగలవీటి రిషిక్ రెడ్డి ఆల్ ఇండియా కామన్ ర్యాంక్ 3446 సాధించగా, జనరల్ ఈడబ్ల్యూఎస్ విభాగంలో 403వ ర్యాంకు పొందారు. తండ్రి శేషారెడ్డి పంచర్ షాప్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి లక్ష్మీకాంతమ్మ గృహిణి. ఐఐటీ చెన్నైలో కంప్యూటర్ సైన్స్ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్లో చేరడమే తన లక్ష్యమని రిషిక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు , ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు అభినందిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వి.కృష్ణారావును కలిసిన ముక్కు వెంకటరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 2**

నూతన బీజేపీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనపి.వి. కృష్ణారావును మార్కాపురం బిజెపి కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకులు ముక్కు వెంకటరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ బలోపేతం అలాగే ఈ నెల 7వ తేదీన మార్కాపురంలో నిర్వహించనున్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ముక్కు వెంకటరెడ్డి మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోని కొమ్ము కొండారెడ్డి, జీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**పొన్నలూరు పెన్ పవర్ జూన్ 2**

సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన అన్నారు. జెడ్ మేకపాడు చెన్నిపాడు, మాలెపాడు గ్రామాలలో మంగళవారం కిషోరి వికాసంలో భాగంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు సైబర్ పద్ధతిపై అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్నెట్ ను సురక్షితంగా బాధ్యతాయుతంగా సానుకూలంగా వినియోగించాలని, ఇంటర్నెట్ వల్ల విద్య సమాచార మార్పిడి వ్యాపారం వంటి అనేక లాభాల ఉన్నప్పటికీ సైబర్ మోసాలు డేటా చోరీ ఆన్లైన్ వేధింపులు ఫేక్ న్యూస్ వంటి ప్రమాదాలు కూడా జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు యువత తల్లిదండ్రులు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు సత్యవతి, పద్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





# వెన్నుపోటుకు రెండేళ్లు అబద్ధపు వాగ్దానాలు వెన్నుపోటు అరాచక,రాజకీయపాలన చంద్రబాబుకే సొంతం






- కూటమి పాలనపై వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమాలు..
- వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు కే కే రాజు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జూన్ 2:**రెండేళ్లుగా దుర్మార్గ, రాక్షస, అరాచక చంద్రబాబు పాలన పై "వెన్నుపోటుకు రెండేళ్ళు" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విశాఖ జిల్లా, మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా రెండేళ్లుగా రాష్ట్రంలో దుర్మార్గ,రాక్షస, అరాచక,వెన్నుపోటు మాఫియా,పాలన కొనసాగుతోందని,ప్రజలను మోసగిస్తూ అబద్ధాలతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. జిల్లా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ మరియు బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు.కార్యక్రమాలు జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయిల్లో నిర్వహించబడతాయని ప్రజలు,మేథావులు, ఆలోచనాపరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "వెన్నుపోటుకు రెండేళ్లు" బుక్‌లెట్ మరియు పోస్టర్లను క్యూఆర్ కోడ్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని,ప్రజలు తమ సూచనలు,సలహాలను కూడా అందించాలని కోరారు.

నిరసన కార్యక్రమాల షెడ్యూల్:

**జూన్ 4: మండల కేంద్రాల్లో నిరసనలు**

జూన్ 8, 9: టౌన్ హాల్ సమావేశాలు

జూన్ 12: నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు

పవన్ కళ్యాణ్ ఇచ్చిన బాండ్ పేపర్ల దహనం కార్యక్రమం,ప్రస్తుతం సంక్షేమ పథకాలు నిలిచిపోయి డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఆరోగ్యం,విద్య రంగాల్లో ప్రభుత్వ సహాయం గణనీయంగా తగ్గిపోయిందని విమర్శించారు.మెగా డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని, ఎంపికల తర్వాత నిబంధనలు మార్చడం ద్వారా అభ్యర్థులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీ అంశంపై ప్రశ్నలు వస్తే ఇసుక,బైజూస్ వంటి అంశాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని, వైఎస్సార్సీపీ నాయకులపై కేసులు పెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,లక్ష్యం సంక్షేమ పాలనను నిరంతరం కొనసాగించడమేనని, కో ఇల్లు ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ద్వారా ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పరావు,పి.ఎసి సభ్యులు తిప్పల నాగి రెడ్డి ,మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు,మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్,నియోజకవర్గం పరిశీలకు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, పెడాడ రమణి కుమారి, జిల్లా పార్టీ పర్యవేక్షకులు గుడిమెట్ల రవి రెడ్డి , మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయుకులు కట్టుమురి సతీష్ ,రొంగలి జగన్నాథం మంచ నాగ మల్లేశ్వరి, తాడి జగ్గన్నాద్ రెడ్డి,కిరణ్ రాజు,పల్లా దుర్గారావు.వివిధ సామాజిక వర్గాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ వర్క్‌షాప్.. పాల్గొన్న యువనేత కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ..



**చీపురుపల్లి పెన్ పవర్ జూన్ 02:**
మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ (టీడీపి) కేంద్ర కార్యాలయంలో ఈరోజు 'ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ' వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, యువనేత శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు గారు పాల్గొన్నారు.

ఈ వర్క్‌షాప్‌లో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు, మార్పుల ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.ద

## జనాభా తగ్గుదలపై గ్రామాల్లో తహసీల్దార్ పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 2:** కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఎర్రవరం, సిరిబాల గ్రామాల్లో జనాభా వ్యత్యాసాలపై తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు పరిశీలన నిర్వహించారు. 2011 జనగణనతో పోలిస్తే ఈ గ్రామాల్లో 100 మందికి పైగా జనాభా తగ్గినట్లు గుర్తించడంతో గ్రామాలను సందర్శించి గ్రామ పెద్దలతో మాట్లాడారు.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం, కాఫీ బోర్డు క్వార్టర్స్ మరియు ఎఫ్‌డీసీ క్వార్టర్స్‌లో నివసిస్తూ పని చేసిన తమిళనాడు కార్మిక కుటుంబాలు తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోవడం వల్లే జనాభా తగ్గుదల నమోదైందని వెల్లడించారు.అదేవిధంగా గ్రామాల్లో ఎటువంటి కుటుంబం లేదా జనాభా లెక్కల్లో మిగిలిపోలేదని తహసీల్దార్ స్పష్టం చేశారు.

## సిగనాపల్లిలో జనాభా తగ్గుదలపై అధికారుల పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని సిగనాపల్లి గ్రామంలో 2011 జనాభా లెక్కలతో పోలిస్తే ప్రస్తుతం జనాభా పెరుగుదల లేకపోవడం, కొంత మేర తగ్గుదల కనిపించడంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.దామనాపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కళ్యాణ్ బాబు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.లక్ష్మితో కలిసి గ్రామంలో పర్యటించి స్థానికులను అడిగి జనాభా తగ్గుదలకు గల కారణాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు, కుటుంబాల స్థిర నివాస మార్పులు వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన చంద్రిక



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** సంతబొమ్మాలి మండలం దండుగోపాలపురం కి చెందిన తంగుడు చంద్రిక జె ఈ ఈ అడ్వాన్స్ లో తన సత్తాచాటింది. జేఈఈ అడ్వాన్స్ లో 7608 ర్యాంక్ రాగా, జేఈఈ అడ్వాన్స్ ఈ డబ్ల్యూ ఎస్ లో 926 ర్యాంక్ ను సాధించింది. ఈమె తండ్రి తిరుమల రావు నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఫిజిక్స్ కాంట్రాక్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. తాతయ్య అందవరపు నాగేశ్వరావు ప్రోత్సహం తో చదివి చంద్రిక తన సత్తా చాటింది. అక్క నిహారిక ఇప్పటికే అలహాబాద్ ఐఐటీ లో మూడో సంవత్సరం చదువుతోంది

## మరువాడ తీరంలో సోలార్ విద్యుత్ దీపాల వెలుగులు



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ తీర ప్రాంతంలో మత్స్య సాగరమాల పథకం కింద తొలి విడతగా మంజూరైన 25 సోలార్ విద్యుత్ దీపాలను మంగళవారం ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ల సహకారంతో ఈ పనులు చేపట్టినట్లు జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజు తెలిపారు. సముద్ర తీరంలో ఏర్పాటు చేసిన సోలార్ దీపాల వెలుగులు మత్స్యకారులకు రాత్రి వేళల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం డైరెక్టర్ గంట లోకేష్, గ్రామ పిళ్లె సూరాడ నిరాకరి, మాజీ సర్పంచ్ మెరుగు.నూకయ్య గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువైద్య సిబ్బంది వితరణ



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** నందిగాం ప్రాంతీయ వైద్య శాఖలో విధులు నిర్వహిస్తూ ఇటీవల దట్టి నారాయణరావు మృతి చెందారు. ఈ మేరకు కుటుంబసభ్యులకు పశువైద్య శాఖ ఏడీ చంద్రశేఖరరావు అధ్వర్యంలో మంగళవారం వైద్య సిబ్బంది రూ. 30,600 నగదును మంగళవారం నందిగాంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబానికి తిలక్ ఆర్థిక సాయం



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం చిన్నసాన గ్రామంలో సర్పంచ్ బోనెల ఎల్లయ్య సోదరుడు వైసీపీ కార్యకర్త బోనేల శ్రీను కుమారుడు కుర్మారావు ఇటీవల క్యాన్సర్ తో మృతి చెందాడు. దీంతో వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ మంగళవారం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనెల ఎల్లయ్య, రొక్కం శ్రీధర్, పినకాన వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలసలో సెన్సస్--2026 క్షేత్రస్థాయి పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 2:** సెన్సస్--2026 కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామంలో అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. గ్రామంలో జనాభా నమోదు, గృహ వివరాల సేకరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేసి, సమాచార సేకరణను కచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, పెదవలస పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కిట్లంగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతి వైరాన్ని మరిచిన మూగజీవాలు..!



స్నేహానికి లేదోయ్ జాతి వైరం..!

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 02 :** స్నేహానికి జాతి, భాష, రూపం అనే తేడాలు ఉండవని మరోసారి మూగజీవాలు నిరూపించాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం జర్రెల గ్రామ పరిసరాల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం స్థానికులను ఆకట్టుకుంది.మేత మేస్తూ వెళ్తున్న గేదెపై ఓ కుక్క హాయిగా కూర్చుని ప్రయాణం చేస్తుండగా పలువురు ఆసక్తిగా వీక్షించారు. సాధారణంగా పరస్పరం దూరంగా ఉండే జంతువులు ఇలా ఆప్యాయంగా కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది."స్నేహం అంటే ఎమోషన్.. కష్టసుఖాల్లో తోడుండే అనుబంధం" అనే మాటలను ఈ మూగజీవాలు నిజం చేశాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.జాతి వైరం మరచి జీవాలు సైతం స్నేహాన్ని పంచుకుంటాయనే విషయానికి ఈ దృశ్యం నిదర్శనంగా నిలిచింది.

## స్పెషల్ డ్రైవ్ పరీక్షలకు మరో అవకాశం కల్పించిన ఆంధ్ర యూనివర్సిటీ.

చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయభారతి.

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2.** ఆంధ్ర యూనివర్సిటీ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరీక్షలకు మరో అవకాశం కల్పించిందని చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని 2010 -11వ సంవత్సరము నుండి 2018-19 మధ్యకాలంలో పరీక్షలు తప్పిన( బ్యాక్లాగ్ ) సెమిస్టర్ మరియు నాన్ సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయవచ్చు అని తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు పరీక్ష ఫీజులు చెల్లించుటకు ఆంధ్ర యూనివర్సిటీ ఒక ప్రకటన విడుదల చేసిందని ఆమె తెలిపారు. చక్కని అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. థియరీ పేపర్ కు 1500, ప్రాక్టికల్స్ కు మూడు వేల రూపాయలు ఫీజు చెల్లించాలన్నారు. అలాగే గతంలో ఇంతకు ముందు పరీక్ష ఫీజు డిసెంబర్లో చెల్లించిన వారు ఈనెల 1వ తేదీ నుండి జూలై 3 వరకు విశాఖపట్నంలోని పైడా కాలేజీలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో




స్పెషల్ డ్రైవ్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను ప్రింట్ తీసుకొని పరీక్షలకు హాజరు కావాలని ఆమె తెలియజేశారు. అభ్యర్థుల్లో ఏమైనా సందేహాలు ఉంటే 9493 80 1827 నంబర్ కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# రాపాక, ఆమంచి దారెటు...

**రాజమండ్రి జూన్ 2, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పార్టీలు మారడం కొత్త విషయం కాదు. పరిస్థితులకు అనుగుణంగా నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకుంటూ ఉంటారు. అయితే కొందరు నేతల విషయంలో ప్రస్తుతం వారు ఏ పార్టీలో ఉన్నారనే సందేహమే రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ప్రముఖ నాయకుల రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.రాజోలు నియోజకవర్గానికి చెందిన రాపాక వరప్రసాద్ రాజకీయ ప్రస్థానం గత కొన్నేళ్లుగా అనేక మలుపులు తిరిగింది. 2019 ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసి విజయం సాధించిన ఏకైక అభ్యర్థిగా ఆయన గుర్తింపు పొందారు. ఆ ఎన్నికల్లో జనసేనకు పెద్దగా విజయాలు రాకపోయినా, రాపాక మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితులు మారడంతో ఆయన వైసీపీ కి దగ్గరయ్యారు.కాలక్రమేణా వైసీపీతో ఆయన అనుబంధం మరింత బలపడింది. గత ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం ఆయనకు పార్లమెంట్ టికెట్ కూడా ఇచ్చింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కూటమిప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆయనకు ఆశించిన ఫలితం దక్కలేదు.

ఎన్నికల తర్వాత వైసీపీ కూడా అధికారాన్ని కోల్పోవడంతో రాపాక రాజకీయ వైఖరిపై మళ్లీ చర్చ మొదలైంది.కొంతకాలంగా ఆయన తిరిగి జనసేనలో చేరే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపించింది. ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పార్టీని వదిలి వెళ్లిన నాయకుల పునరాగమనంపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే రాపాక పేరు నేరుగా ప్రస్తావించకపోయినా, ఒకసారి పార్టీని వీడిన వారిని తిరిగి చేర్చుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తామని సంకేతాలు ఇచ్చారు. ప్రస్తుతం రాపాక వైసీపీకి దూరంగా ఉంటున్నప్పటికీ, భవిష్యత్తులో ఆయన ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటారనే ఆసక్తి కొనసాగుతోంది.ఇక చీరాల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ పరిస్థితి కూడా దాదాపు ఇదే విధంగా ఉంది. ఒకప్పుడు వైసీపీలో కీలక నేతగా ఉన్న ఆయన, తరువాత కాంగ్రెస్ లో చేరి గత ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన రాజకీయ కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయి.

కాంగ్రెస్ కార్యక్రమాల్లో కూడా పెద్దగా కనిపించకపోవడంతో ఆయన భవిష్యత్తుపై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. తిరిగి వైసీపీలో చేరే అవకాశాలు

ఉన్నాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఆమంచి ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఆయన తదుపరి అడుగు ఏమిటన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర అంశంగా మారింది. రాబోయే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న నేపథ్యంలో ఈ ఇద్దరు నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును ఎలా మలుచుకుంటారన్నది చూడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం వారు ఏ రాజకీయ శిబిరానికి పూర్తిగా దగ్గరగా ఉన్నారో స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వాస్తవాలకు దూరంగా నివేదికలు

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు ఇస్తున్న క్షేత్ర స్థాయి నివేదికలపై పార్టీ నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై వాస్తవాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ఉంచడం లేదు. చంద్రబాబు జిల్లా పర్యటనల్లోనూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిపే జిల్లా కలెక్టర్ సమావేశంలోనూ నిజాలను దాచిపెట్టి ఆల్ ఫీల్ గుడ్ అంటూ చెబుతుండటంతో దానిని ఆయన నమ్మేస్తున్నారంటున్నారు. గ్రౌండ్ లెవెల్లో ప్రజలు కూటమి సర్కార్ పట్ల తెలియజేస్తున్న అభిప్రాయాన్ని మాత్రం దాచి పెడుతున్నారు.చంద్రబాబు అయినా, జగన్ అయినా అధికారులపై ఆధారపడక తప్పదు. ఐఏఎస్, ఐపీఎస్ లు పాలనపరంగా కీలకం కావడంతో వారిపై ఆధారపడాల్సి ఉంటుంది. అయితే అదే సమయంలో వాస్తవ విషయాలను, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయాలను ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించాలి. ఎమ్మెల్యేల పనితీరును కూడా పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది నుంచి అడిగి తెలుసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. కొందరు సీనియర్ ఎమ్మెల్యేలు టీడీపీలో ఇప్పటికీ ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ధూళిపాళ్ల నరేంద్ర, కళా వెంకట్రావు వంటి వారితో ముఖాముఖి సమావేశమైతే వారు అసలు విషయాలను చెబుతారంటున్నారు.మరొకవైపు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తాము క్యాడర్ కు అండగా ఉంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో వారి నుంచి ఎలాంటి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం లేదు. దీనివల్ల చంద్రబాబుకు తప్పుడు నివేదికలు అందుతున్నాయని సీనియర్ నేతలే వాపోతున్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో తలమునకలై ఉండవచ్చు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి వేగంగా తీసుకెళుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అంత బాగా లేదని, సంక్షేమ పథకాలు కొందరు అర్హులకు కూడా అందకపోవడాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు తన పాలనలో ఏం జరుగుతుందన్న విషయాన్ని నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

## నాగబాబా... లింగమనేని

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ వచ్చేసింది. నాలుగు స్థానాలకు ఎన్నిక జరగబోతుంది. ఇవన్నీ కూటమి పార్టీలకు దక్కబోతున్నాయ్. ఐతే పొత్తులో భాగంగా వీటిలో ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో ఇప్పుడు ఆసక్తికర చర్చ మొదలైంది. జనసేన తరఫున మొదటిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టబోయేది ఎవరు.. అవకాశం ఎవరికి దక్కబోతోందనే చర్చ పార్టీలో జరుగుతోంది. జనసేనకు ఇది మొట్టమొదటి స్థానం కావడంతో.. పెద్దల సభకు పవన్ ఎవరిని పంపిస్తారు.. ఎలాంటి సమీకరణాలు లెక్కలోకి తీసుకుంటారనే ఆసక్తి పార్టీ వర్గాలతో పాటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తికర చర్చ కనిపిస్తోంది.రాజ్యసభ స్థానం విషయంలో పవన్ కల్యాణ్ భారీగా కసరత్తు చేస్తున్నారు. ఇక అటు ఈ ఒక్క స్థానం కోసం ఆశావహులు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇక అటు రేసులో కొందరి పేర్లు కీలకంగా వినిపిస్తున్నాయ్. ఆ లిస్టులో మొదటిగా వినిపిస్తున్న పేరు.. లింగమనేని రమేష్. పవన్‌తో పాటు చంద్రబాబు, నాదెండ్ల మనోహర్‌కు ఆయన అత్యంత సన్నిహితులు. పైగా కష్టకాలంలో పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలిచారు. ఇవి లింగమనేని రమేష్‌కు కలిసి వచ్చే అంశాలు. జనసేనకు రాజ్యసభ అవకాశం ఎప్పుడు వచ్చినా.. లింగమనేని రమేష్‌కి ఇస్తారనే పార్టీలో దాదాపు అందరూ ఫిక్స్ అయిపోయిన పరిస్థితి. ఇక ఆయన కూడా చాలాకాలంగా ఈ అవకాశం కోసమే ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. పవన్ కూడా లింగమనేనికే దాదాపు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఇక అటు లింగమనేనితో పాటు.. మరికొందరు కూడా రాజ్యసభ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఇందులో ప్రధానంగా నాగబాబు పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న ఆయన.. ఎంపీగా వెళ్లాలని ఎప్పటినుంచో అనుకుంటున్నారు. గతంలో రాజ్యసభ స్థానాల ఎంపిక విషయంలో నాగబాబు పేరు వచ్చినా అది టీడీపీకి కేటాయించారు. దీంతో ఆయన ఎమ్మెల్సీగా సరిపెట్టుకున్నారు. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ స్థానం త్యాగం చేయడం.. మంత్రి పదవి కూడా రాకపోవడంతో.. రాజ్యసభకు వెళ్లాలన్న కోరిక అయినా తీర్చుకోవాలని నాగబాబు అనుకుంటున్నారట. ఆయనకు కానీ రాజ్యసభ స్థానం దక్కితే.. నాగబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని బాలినేనికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయ్. నిజానికి బాలినేని కూడా చాలాకాలంగా ఎమ్మెల్సీ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. నాగబాబును రాజ్యసభ పంపిస్తే ఇద్దరికీ అవకాశం ఇచ్చినట్లు అవుతుందనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.ఈ ఇద్దరితో పాటు.. మరికొందరు పారిశ్రామికవేత్తలు, పార్టీలోనే ఉన్న సీనియర్ నిర్మాత చావీ రత్నం కూడా రాజ్యసభ స్థానం కోసం పవన్ దగ్గర ప్రయత్నాలు చేస్తున్నారట. ఐతే పవన్ మాత్రం.. పార్టీకి చాలా కాలంగా అండదండలు అందిస్తున్న లింగమనేని వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన పేరే ఫైనల్ అవుతుందా.. ట్విస్టులు కనిపిస్తాయా.. రాజకీయ సమీకరణాలు మారతాయా అనేది చూడాలి.

## గోదావరి జిల్లాలో ఇల్లీగల్ దందా

**కాకినాడ, జూన్ 2, పెన్ పవర్:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇల్లీగల్ దందా ఊపందుకుంటోందని చెప్పుకుంటున్నారు. కొందరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు బాగా కావాల్సిన వాళ్ళే దగ్గరుండి మరీ వాటిని నడిపిస్తున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. రాజకీయ అండతో కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగానే పేకాట శిబిరాలు నాన్ స్టాప్‌గా నడుస్తున్నాయన్నది లోకల్ టాక్. జూదానికి బానిసలైన వాళ్ళు ఇందులో పడి ఇల్లు ఒళ్లు గుల్ల చేసుకుంటుంటే... ఈ అక్రమాలకు అండగా ఉన్నవాళ్ళు మాత్రం కోట్లు గడిస్తున్నారన్న మాటలు గట్టిగానే వినిపిస్తున్నాయి జిల్లాలో. కొన్ని నియోజకవర్గాల్లో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, అధికార పార్టీకి చెందిన కొద్దిమంది కీలక నేతలు, ప్రజాప్రతినిధుల ముఖ్య అనుచరులే వాటిని నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాలు ప్రస్తుతం పేకాట రాయుళ్లకు సేఫ్ జోన్‌గా మారిపోయాయని అంటున్నారు. స్థానికంగా ఉండే రాజకీయ అండ కారణంగా... పోలీసులు కూడా చూసీచూడనట్టు వదిలేస్తున్నారని, ఒకవేళ రైడ్ అయినా.... ముందస్తు సమాచారం లీకై తప్పించుకోవచ్చన్న నమ్మకంతో ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున పేకాట ఆడేవారు ఇక్కడికి తరలివస్తున్నారట. కొన్ని శిబిరాల్లో రోజూ లక్షల రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. శిబిరం స్థాయిని బట్టి నిర్వాహకులకు కూడా రోజుకు పది వేల రూపాయల దాకా ఆదాయం వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. శిబిరం పెద్దదైతే.... ఈ మొత్తం మరింత పెరుగుతోందట. ఇక్కడే పోలీసుల పాత్ర మీద కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. అసలేమీ పట్టించుకోవడం లేదని ఎవరైనా వేలెత్తి చూపకుండా పోలీసులు కర్ర విరక్కుండా, పాము చావకుండా అన్నట్టు వ్యవహరిస్తున్నారట. అప్పుడప్పుడు పేకాట శిబిరాలపై దాడులు నిర్వహిస్తూ... నామ మాత్రపు కేసులు బుక్ చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి.ముందస్తు లీక్‌లతో పోలీసులు వెళ్ళే టైంకి ముఖ్యమైన వాళ్ళు ఎవ్వరూ ఉండరట. పని జరిగినట్టు కనిపిస్తుంది, అలాగని ఎవ్వరూ ఇరుక్కోరు. ఆ తూతూ మంత్రపు దాడులు కూడా చిన్న చిన్న శిబిరాల మీదేగానీ... పెద్దవాళ్ళ జోలికి అస్సలు పోరన్న విమర్శలున్నాయి. శిబిరాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యల గురించి మాత్రం లోకల్ పోలీసులు అస్సలు ఆలోచించబోరని కూడా అంటున్నారు కొందరు. పైగా.... కొన్ని ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లకు నెలవారీ మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో పెద్ద నాయకుల అనుచరులు నిర్వహించే శిబిరాల జోలికి పోలీసులు వెళ్లరన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే... వీటికి సంబంధించి అధికారికంగా ఎక్కడా ఏ చిన్న ఆధారం దొరక్కుండా జాగ్రత్త పడుతుంటారు. ఇటీవల రావులపాలెం ఘటనతో మళ్లీ పేకాట క్లబ్బుల వ్యవహారంపై చర్చలు మొదలయ్యాయి. రావులపాలెం మండలం దేవరపల్లి శివారులో పోలీసులు నిర్వహించిన దాడి స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో కొందరు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసులు పెట్టారు. అయితే ఆ స్థలం అధికార పార్టీకి చెందిన కీలక నేత అనుచరుడిదేనన్న ప్రచారం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది.

# డీఎస్సీ వార్ - వైసీపీ వర్సెస్ లోకేష్..

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ-2025 నియామకాల చుట్టూ ఇప్పుడు రాజకీయ యుద్ధం ముదిరింది. వైఎస్సార్‌సీపీ ఈ ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపిస్తుండగా, ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ ఎదురుదాడికి దిగారు. అయితే ఎదురుదాడి కాదని వైసీపీ చేస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. ఏపీలో ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించిన మెగా డీఎస్సీ ఒక మెగా స్కామ్ అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ, మెరిట్ జాబితాలో అక్రమాలు, స్పోర్ట్స్ కోటా కింద పోస్టుల విక్రయం వంటివి జరిగాయని ఆయన వాదిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీఈఆర్టీ లో పనిచేసిన ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి స్టేట్ టాపర్‌గా రావడం వెనుక లోతైన కుట్ర ఉందని, దీనిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.వైసీపీ ఆరోపణలను ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్‌కు, తమను విమర్శించే నైతిక హక్కు లేదని లోకేష్ మండిపడ్డారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో ప్రశ్నపత్రం లీకేజీ అనేది సాంకేతికంగా అసాధ్యమని విద్యాశాఖ వివరణ ఇచ్చింది. సుమారు 16,347 పోస్టులను కేవలం 148 రోజుల్లోనే అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని, నియామక ప్రక్రియపై న్యాయస్థానాలు కూడా క్లీన్ చిట్ ఇచ్చాయని మంత్రి గుర్తు చేశారు. వైసీపీ కోరుతున్నట్లుగా సీబీఐ విచారణ జరిపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేనట్లు తెలుస్తోంది. పైగా, ప్రభుత్వంపై బురద చల్లేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతామని విద్యాశాఖ హెచ్చరించింది. అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, మెరిట్ జాబితాలను ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులో ఉంచామని అధికారులు స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ , మీడియా సంస్థలకు డెఫమేషన్ నోటీసులు ఇస్తామని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.ఈ వివాదం ఇప్పుడు నిరుద్యోగ యువతలో చర్చకు దారితీస్తోంది. వైసీపీ తన ఆరోపణల ద్వారా ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలని చూస్తుంటే, లోకేష్ మాత్రం జాబ్ క్యాలెండర్ అమలు ద్వారా యువతకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్క అక్రమం జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం అని లోకేష్ సవాల్ విసరడం ద్వారా ప్రభుత్వం తన పారదర్శకతపై నమ్మకంగా ఉన్నట్లు కనిపిస్తోంది. చివరగా చెప్పాలంటే, వైసీపీ ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమించాలని చూస్తుంటే.. ప్రభుత్వం మాత్రం రికార్డు స్థాయి సమయంలో నియామకాలు పూర్తి చేశామనే అంశాన్ని తన విజయంగా చెప్పుకుంటోంది. విచారణ సంగతి ఎలా ఉన్నా, ఈ డీఎస్సీ వార్ మాత్రం ఇరు పార్టీల మధ్య యుద్ధాన్ని మరింత వేడెక్కించింది.






### వైసీపీ బిగ్ ప్లాన్

వస్తే కొండ.. పోతే ఈక.. అన్నట్టు ఆలోచనతో ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మెగా డీఎస్సీ 2025 పై భారీగానే ప్లాన్ చేసింది ఆ పార్టీ. ఏడాది తరువాత అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపణలు చేస్తోంది. కేవలం ఆరోపణలకు మాత్రమే పరిమితం అవుతోంది. ఎక్కడ న్యాయపోరాటం చేయడం లేదు. దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్కా స్కెచ్ అర్థం అవుతోంది. కేవలం రాష్ట్రంలో లక్షలాది ఓట్లను టార్గెట్ చేసుకునే ఈ కొత్త ప్రచారానికి తెర తీసింది. పోతే వేల ఓట్లు.. వస్తే లక్షల కోట్లు అన్నట్టు ఆలోచన చేసింది. గట్టిగానే ప్రణాళిక వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తోంది. సాక్షి మీడియాలో వ్యతిరేక కథనాలు వడ్డిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. కనీసం అటువంటి ఆలోచన చేయలేదు. అధికారంలోకి వస్తే ఏటా మెగా డీఎస్సీ ప్రకటిస్తామని 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చారు జగన్. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ శిక్షణ పొందిన లక్షలాదిమంది ఆశగా ఎదురు చూశారు. కానీ వారికి అవకాశం ఇవ్వలేదు జగన్. 2024 ఎన్నికలకు నెల రోజుల ముందు 6100 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. ఇంతలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో డీఎస్సీ రద్దయింది. దీంతో లక్షలాదిమందికి ఎదురుచూపులు మిగిలిపోయాయికూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేశారు సీఎం చంద్రబాబు. నారా లోకేష్ నేతృత్వంలో డీఎస్సీ నియామక ప్రక్రియ గడువులోగా పూర్తి చేయగలిగారు. గత ఏడాది ఉపాధ్యాయులను నియమించారు. అయితే కూటమికి అదో ప్లస్ పాయింట్ గా మారింది. ఉపాధ్యాయ వర్గాల్లో కూడా సంతృప్తి కనిపిస్తోంది. అయితే ఇది అంత మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రుచించలేదు. అందుకే కొత్త ప్రణాళిక వేసింది. డీఎస్సీలో అక్రమాలు జరిగాయి అంటూ జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయడం ప్రారంభించారు. ఏదైనా నియామక ప్రక్రియ పై ఆరోపణలు వస్తే వెంటనే కోర్టుకు వెళ్లాలి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలా చేయలేదు. ఎందుకంటే డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదు. ఆ విషయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేయడం కంటే దీనిని రాజకీయం చేయడానికి ఎక్కువగా వాడుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.దాదాపు ఆరు లక్షల మంది డిఎస్సీ పరీక్ష రాశారు. అందులో 16 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. కానీ అభ్యర్థుల్లో ఒక రకమైన గందరగోళం సృష్టించాలన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన. పోతే 16,000 ఓట్లు.. వస్తే లక్షల ఓట్లు అన్నది ఆ పార్టీ ఆలోచన. ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగానికైనా రిజర్వేషన్లు అమలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. కుల రిజర్వేషన్లతో పాటు దివ్యాంగులకు కొన్ని పోస్టులు కేటాయించాలి. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా అలానే చేసింది. నిన్ననే విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. సుదీర్ఘ వివరణ ఇచ్చారు. సాక్షి మీడియాలో డీఎస్సీ అక్రమాలంటూ వచ్చిన కేస్ స్టడీ పై కూడా స్పష్టతనిచ్చారు. అయితే ఇదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలియనిది కాదు. డీఎస్సీ పై బురద జల్లి ప్రభుత్వానికి క్రెడిట్ రాకుండా చేయాలి. డీఎస్సీలో ఉద్యోగం రాని వారికి అనుమానం పెంచి వారిని తమ వైపునకు తిప్పుకోవాలి. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు కూడా ఇందులో.

# సేనా గళంతో ప్లాన్

**ఒంగోలు, జూన్ 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యువతను రాజకీయాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త తరం ఆలోచనలకు ప్రాధాన్యం కల్పించేందుకు “సేనా గళం” పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. యువత ఆశయాలు, సామాజిక బాధ్యతలు, దేశాభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేదికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్-జీ తరం ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, రాజకీయాల్లో కూడా యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఈ కొత్త కమిటీ ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని, రాజ్యాంగ విలువల పరిరక్షణతో పాటు బాధ్యతాయుత రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.నియోజకవర్గాల వారీగా సేనా గళం కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ నాయకత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు యువతకు ఈ కమిటీల్లో ఎక్కువ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం కూడా ఈ కమిటీల ప్రధాన బాధ్యతగా ఉండనుంది.ఈ వేదికలో సభ్యత్వం పొందే వారికి కులం, మతం, ప్రాంతం వంటి అంశాలతో సంబంధం ఉండదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే తపన, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. విద్యావంతులు మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతతో ముందుకు రావాలనుకునే ప్రతి యువకుడికి అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.రాజకీయాల్లో కులపరమైన విభజనలు పెరుగుతున్నాయని, అనేక సందర్భాల్లో వ్యక్తిగత తప్పులను కూడా కులాల పేరుతో సమర్థించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ఇలాంటి ధోరణులకు యువత వ్యతిరేకంగా నిలుస్తోందని, అదే భావజాలాన్ని సేనా గళం ప్రతిబింబిస్తుందని చెప్పారు. వ్యక్తుల చర్యలకు సమాజాన్ని బాధ్యులను చేయడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు.పాత రాజకీయ సంస్కృతులకు భిన్నంగా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆలోచన కలిగిన వారికి జనసేనలో ప్రత్యేక స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యుదయ భావాలు, దేశభక్తి, సామాజిక చైతన్యం కలిగిన యువతను ఈ కార్యక్రమం ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావాలనేది పార్టీ లక్ష్యమని వివరించారు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం, యువత సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు సూచించడం వంటి బాధ్యతలను సేనా గళం కమిటీలు నిర్వర్తించనున్నాయి. యువత ఆకాంక్షలు, ఆశయాలు, అభిప్రాయాలకు ప్రతినిధిగా ఈ వేదిక పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. దీంతో జనసేన పార్టీ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో యువతకు మరింత కీలక స్థానం దక్కనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### పవన్ తన మార్క్ ను చూపించేందుకు రెడీ

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూటు మార్చినట్లు కనిపిస్తుంది. కొంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రెండేళ్లు పదవీ కాలం పూర్తి కావడంతో ఆయనకు పాలనపై కొంత వరకూ పట్టు సంపాదించారు. భవిష్యత్ లో ఏదైనా సమస్య ఎదురైతే కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా రాజకీయంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే నేరుగా రంగంలోకి దిగి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం కాకుండా, పనుల్లో ఆలస్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది.తాజాగా రాజమండ్రి పర్యటనతో పవన్ కళ్యాణ్ కూటమి పార్టీ నేతలకు పవన్ కళ్యాణ్ ఈ రకమైన సంకేతాలను బలంగానే పంపగలిగారు. గోదావరి పుష్కరాలు 2027లో జరగనున్నాయి. 2027 జూన్ నెలలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కొన్ని

మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసింది. పుష్కర ఘాట్ల నిర్మాణంతో పాటు భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు, రహదారి మరమ్మతులు వంటివి చేయాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం లైట్ గా తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రం పనులు వేగంగా జరుగుతున్నాయని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గ్రౌండ్ లెవెల్లో పనుల పురోగతి ఆశించినంతగా లేదని పవన్ కళ్యాణ్ గుర్తించారు.

# 15 ఏళ్ల క్రికెట్ సంచలనం.. వైభవ్ సక్సెస్ సీక్రెట్‌పై ఐఐఎం ఇండోర్ ప్రత్యేక అధ్యయనం!

**15 ఏళ్ల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై ఐఐఎం ఇండోర్ కేస్ స్టడీ**

**'వైభవ్ మోడల్' పేరుతో అతని విజయం వెనుక కారణాలపై పరిశోధన**

**యువతలో ప్రతిభను గుర్తించి, ఒత్తిడిని అధిగమించడంపై అధ్యయనం**

**క్రీడలు, సైకాలజీ, మేనేజ్‌మెంట్ నిపుణులతో దేశంలోనే తొలి మల్టీడిసిప్లినరీ స్టడీ**



కేవలం 15 ఏళ్ల వయసులోనే క్రికెట్ ప్రపంచాన్ని తన అసాధారణ ప్రతిభతో ఆశ్చర్యపరిచిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థ దృష్టిని ఆకర్షించాడు. అతని మానసిక దృఢత్వం, చిన్న వయసులోనే సాధించిన అద్భుత విజయాల వెనుక ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఇండోర్ ముందుకొచ్చింది. 'వైభవ్ మోడల్' పేరుతో అతనిపై ఒక ప్రత్యేక కేస్ స్టడీని నిర్వహించనున్నట్లు ప్రకటించింది. క్రీడలు, మనస్తత్వ శాస్త్రం (సైకాలజీ), మేనేజ్‌మెంట్ రంగాల నిపుణులతో కలిసి చేస్తున్న ఈ పరిశోధన, దేశంలోనే మొట్టమొదటి మల్టీడిసిప్లినరీ స్టడీ కావడం విశేషం.

**సూపర్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ**

ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ యువ ఓపెనర్, తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాడు. కేవలం 16 ఇన్నింగ్స్‌లలో 48.50 సగటు, 237.30 అనే అసాధారణ స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు సాధించాడు. ఈ క్రమంలోనే టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకున్నాడు. అంతేగాక ఒకే సీజన్‌లో ఏకంగా 72 సిక్సర్లు బాది, 14 ఏళ్లుగా క్రిస్ గేల్ పేరిట ఉన్న 59 సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ప్రదర్శనకు గాను 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్', 'సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్' అవార్డులను సైతం గెలుచుకున్నాడు.

**అధ్యయనం ఉద్దేశం ఏమిటి?**

ఐఐఎం ఇండోర్ డైరెక్టర్ హిమాన్షు రాయ్ ఈ కేస్ స్టడీ వివరాలను వెల్లడించారు. "చిన్న వయసులోనే ఇంతటి నైపుణ్యం, ఒత్తిడిని తట్టుకునే మానసిక స్థైర్యం ఎలా సాధ్యమైంది? అనే అంశాలను లోతుగా పరిశీలిస్తాం. ఈ అధ్యయనం కేవలం వైభవ్ క్రికెట్ విజయాలకే పరిమితం కాదు. అతని ఎదుగుదలకు దోహదపడిన సామాజిక, మానసిక, కుటుంబ, సంస్థాగత కారణాలను కూడా విశ్లేషిస్తాం" అని ఆయన వివరించారు. "ప్రతిభ అనేది దేవుడిచ్చిన వరం కావచ్చు. కానీ, దీర్ఘకాలిక విజయం అనేది కఠోర శ్రమ, కుటుంబ మద్దతు, అంకితభావం, మార్గదర్శకుల సూచనలు, బలమైన విలువలపై ఆధారపడి ఉంటుంది. ఈ అంశాలన్నింటినీ మా అధ్యయనంలో పొందుపరుస్తాం" అని రాయ్ తెలిపారు.

ఈ పరిశోధన ద్వారా వెలువడే ఫలితాలు భవిష్యత్ మేనేజర్లు, విధాన రూపకర్తలకు ఎంతో ఉపయోగపడతాయని ఐఐఎం ఫ్యాకల్టీ సభ్యులు అభిప్రాయపడుతున్నారు. అసాధారణ ప్రతిభావంతులు ఎలా అభివృద్ధి చెందుతారు, తీవ్రమైన ఒత్తిడిలో ఎలా రాణిస్తారనే విషయాలపై స్పష్టత వస్తుందని వారు చెబుతున్నారు. అదే సమయంలో చిన్న వయసులోనే వచ్చే కీర్తి, సోషల్ మీడియా ప్రభావం, అధిక అంచనాల వంటి సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నారనేది కూడా ఈ అధ్యయనంలో పరిశీలించనున్నారు. ఈ 'వైభవ్ మోడల్' ద్వారా ఇతర యువ ప్రతిభావంతులు కూడా తమ విజయాన్ని సుస్థిరం చేసుకునేలా ఒక మార్గాన్ని చూపడంతో పాటు కార్పొరేట్ ప్రపంచంలో టాలెంట్ మేనేజ్‌మెంట్‌కు అవసరమైన పాఠాలను అందించడమే తమ లక్ష్యమని హిమాన్షు రాయ్ స్పష్టం చేశారు.

# క్రికెట్ చరిత్రలో తొలిసారి.. భారత్‌లో భారత్‌కే ఆఫ్ఘనిస్థాన్ ఆతిథ్యం!

**సెప్టెంబర్‌లో ఢిల్లీ వేదికగా మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్**

**భారత గడ్డనే 'హోమ్ గ్రౌండ్'గా వాడుకోనున్న ఆఫ్ఘనిస్థాన్**

**బీసీసీఐ, ఏసీబీల మధ్య బలమైన సంబంధాలకు ఇది నిదర్శనం**

**ఈ నెలలో టెస్టు, వన్డే సిరీస్ కోసం ఆఫ్ఘన్ జట్టు భారత పర్యటన**



క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన, ఆసక్తికరమైన ఘట్టానికి రంగం సిద్ధమవుతోంది. ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారిగా టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అయితే విశేషం ఏమిటంటే.. ఈ చారిత్రక 'హోమ్' సిరీస్‌కు వేదికగా నిలవబోయేది కూడా భారత దేశమే. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.

బీసీసీఐ, ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) మధ్య ఉన్న బలమైన స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలో ఈ సిరీస్ సాధ్యమవుతోంది. రిటర్న్ టూర్‌లో భాగంగా ఈ సిరీస్‌ను నిర్వహించాలని ఏసీబీ చేసిన ప్రతిపాదనకు బీసీసీఐ సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇరు బోర్డుల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరిందని, లాంఛనాలు పూర్తయిన తర్వాత అధికారిక ప్రకటన వెలువడుతుందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఐర్లాండ్, శ్రీలంక, జింబాబ్వే వంటి బోర్డులకు ఆర్థికంగా, క్రీడాపరంగా అండగా నిలిచేందుకు బీసీసీఐ గతంలోనూ ఇటువంటి సిరీస్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ సిరీస్ కోసం వేదికను ఖరారు చేసేందుకు బీసీసీఐయే చొరవ తీసుకుని ఏసీబీ, ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) మధ్య చర్చలు జరిపింది. సెప్టెంబర్ 13, 16, 19 తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఈ సిరీస్ కోసం డీడీసీఏ తమ స్థానిక ఢిల్లీ ప్రీమియర్ లీగ్ టీ20 షెడ్యూల్‌ను కూడా సర్దుబాటు చేస్తోంది.స్వదేశంలో రాజకీయ అస్థిరత, భద్రతా కారణాల వల్ల ఆఫ్ఘనిస్థాన్ గత దశాబ్ద కాలంగా తమ అంతర్జాతీయ 'హోమ్' మ్యాచ్‌లను భారత్, యూఏఈలలో ఆడుతోంది. గతంలో 2017లో ఐర్లాండ్‌తో గ్రేటర్ నోయిడాలో, 2018లో బంగ్లాదేశ్‌తో డెహ్రాడూన్‌లో సిరీస్‌లు ఆడింది.

**జూన్‌లో మరో పర్యటన**

ఇదిలా ఉంటే.. ఈ టీ20 సిరీస్ కంటే ముందే ఆఫ్ఘన్ జట్టు మరో సుదీర్ఘ పర్యటన కోసం భారత్‌కు రానుంది. జూన్ 6 నుంచి 20 మధ్య ఒక టెస్టు మ్యాచ్, మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ రెండు ఫార్మాట్లలోనూ హష్మతుల్లా షాహిదీ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. జూన్ 6న న్యూ చండీగఢ్‌లో ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుండగా.. జూన్ 14, 17, 20 తేదీల్లో ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా మూడు వన్డేలు జరగనున్నాయి.

# స్విమ్ సూట్ లో మిల్కీ బ్యూటీ అందాలు!



స్రవంతి చోకరపు పాస్టెల్ చీరలో గ్రేస్ ప్రసరిస్తుంది

మిల్కీ బ్యూటీగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న తమన్నా ఒకవైపు హీరోయిన్ గా నటిస్తూనే.. మరొకవైపు బ్రాండ్ ఎండార్స్మెంట్ కోసం పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు కొన్ని లగ్జరీ బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ఈమె.. ఇటీవల ఫైన్ జువెలరీ అనే లగ్జరీ బ్రాండ్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. రోజూ వారీ వాడకాల కోసం సింపుల్ డిజైన్స్ తో జ్యూవెలరీని రూపొందిస్తోంది. అద్భుతమైన ఆధునిక శైలిలో సౌకర్యవంతంగా ఉండే స్టైలిష్ ఆభరణాలను రూపొందిస్తూ..14, 18 క్యారెట్స్ విలువైన బంగారంతో డిజైన్ చేసిన ఆభరణాలను తన సంస్థ ద్వారా విక్రయిస్తోంది. రత్నాలు , ఆభరణాలను కూడా ఈ బ్రాండ్ ద్వారా అందిస్తోంది. ఇకపోతే తమన్నా తన లగ్జరీ బ్రాండ్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ ఆభరణాలు సుమారుగా రూ.90 వేల ధరతో ప్రారంభమై రూ.11 లక్షల వరకు విలువైన ఆభరణాలను తన సంస్థ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇకపోతే తన బ్రాండ్ జువెలరీని ఆమె సొంతంగా ప్రమోట్ చేస్తూ ఇంస్టాగ్రామ్ వేదికగా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తున్న విషయం తెలిసిందే.. నిత్యం ఎప్పటికప్పుడు ఫింగర్ రింగ్స్, ఇయర్ రింగ్స్ , బ్యాంగిల్స్ తో పాటు నెక్ చైన్స్ ని ప్రెసెంట్ చేస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్న ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ జువెలరీ ఐటమ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీ షేప్ తో ఉండే ఒక పెండెంట్ ను తమన్నా తాజాగా షేర్ చేసింది. ఇందులో స్విమ్ సూట్ ధరించి తన కొత్త మోడల్ జువెలరీ నెక్ చైన్ ని ఇంట్రడ్యూస్ చేసింది.మొత్తానికైతే మిల్కీ బ్యూటీ తమన్నా ఒక వైపు తన అందాలు ఆరబోస్తూనే మరొకవైపు తన జువెలరీ బ్రాండ్ ను ప్రమోట్ చేస్తూ మరింత ప్రేక్షకాదరణ పొందే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతూనే ఆమె షేర్ చేసిన జువెలరీ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు



పిట్టలు అన్నట్టుగా అటు అందాలు ఆరబోస్తూనే ఇటు బ్రాండ్ ప్రమోట్ చేస్తూ మరింత బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మ.తమన్నా విషయానికి వస్తే.. శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమై హ్యాపీడేస్ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. తన అందం , నటనతో ఎన్టీఆర్, చిరంజీవి, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల సరసన నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక స్పెషల్ సాంగ్ లలో కూడా నర్తిస్తూ.. ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. ఇప్పటికీ అదే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకుంటూ దూసుకుపోతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలను లైన్లో పెట్టిన ఈమె ఆ చిత్రాలతో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటుంది.



సాక్షి మాలిక్: రైజింగ్ స్టార్ బ్యాలెన్సింగ్ గ్లామర్ మరియు గ్రిట్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com